క్లుప్తంగా

ఆటపాటలతో విద్యాబోధన



సమావేశంలో పాల్గొన్న సీడీపీఓ

గూడూరురూరల్: అంగన్‌వాడీ కేంద్రాలల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేసి, వారిలో వ్యక్తిత్వ వికాశం, విద్యాప్రమాణాలు పెంపొందించేలా జనభాగీదారి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఐసీడీఎస్ సీడీపీఓ మహబూబీ తెలిపారు. రూరల్ పరిధిలోని విందూరులో శుక్రవారం జనభాగీదారి కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ హైమావతి పాల్గొన్నారు.

అవగాహన కల్పించండి

చిల్లకూరు: ఉపాధి హామీ పథకంలో సన్న, చిన్నకారు రైతులు పండ్ల తోటలు సాగు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని ఏపీడీ రవికుమార్ సూచించారు. మండలంలోని ఉపాధి కార్యాలయంలో శుక్రవారం క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 30 పంచాయతీల్లో సుమారు 100 ఎకరాల వరకు పండ్ల తోట్ల పెంపకం చేపట్టాలని అధికారులు ఆదేశించారన్నారు. ఉపాధి ఏపీఓ గిరిబాబు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ పాల్గొన్నారు.

మేలుపాకలో ఆరోగ్య సర్వే

దొరవారిసత్రం: జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో భాగంగా శాటిలైట్ ద్వారా ఎంపికైన మేలుపాక గ్రామంలో శుక్రవారం తొగరాముడి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిగతులపై సర్వే చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జనార్దనయ్య, వైద్య సిబ్బంది రవి, శోభన్, మోహన్, కామేశ్వరి, రమేష్, లక్ష్మి పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందున్నాం



నూతన కమిటీ సభ్యులను సత్కరిస్తున్న నేతలు

గూడూరు: సామాజిక సేవా కార్యక్రమాల్లో యునైటెడ్ ఫోరం ముందుందని ఆ ఫోరం జాతీయ అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. ఫోరం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. తరువాత నూతన కమిటీ ఎన్నిక జరిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం వ్యవస్థాపకుడు డేగా రవి రాఘవేంద్ర, అమర్నాథ్, గోపాల్, సుభాష్, చంద్రబోస్, అయ్యప్ప,మణి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి చైతన్య

దొరవారిసత్రం: పాళెంపాడు గ్రామంలో శుక్రవారం డీవీ సత్రం పీహెచ్‌సీ వైద్యాధికారి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన

వెంకటగిరి: పట్టణంలోని బంగారుపేట ప్రాథమిక పాఠశాలను వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పాఠశాలలో గతంలో ఐదో తరగతి వర కు ఉండేదని, ప్రస్తుతం రెండో తరగతి వరకే పరిమితం చేయడంతో తమ పిల్లలను బీసీకాలనీలో పాఠశాలకు పంపాల్సి వస్తుందని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తల్లిదండ్రులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఐదో తరగతి వరకు తిరిగి ఇక్కడ విద్యాబోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ విషయంపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే మల్లికార్జున్, సుబ్బారావు, ఎంఏ నారాయణ, షేక్ వహిద మంగళపూరి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చెంచమ్మ సేవలో నేదురుమల్లి

డక్కిలి: మండలంలోని వెలుగొండలు కింద కొలి తోటలో ఉన్న చెంచమ్మ తిరుణాళ్లలో భాగంగా అమ్మవారిని శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయాధికారులు రామ్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అదనపు బస్సు సర్వీసుకు వినతి

చిల్లకూరు: ముత్తుకూరు–కోట మార్గంలో అదనపు బస్సు సర్వీసు నడపాలని చింతవరం ఎంపీటీసీ సభ్యురాలు పీ మాధవి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. గుమ్మళ్ల దిబ్బ నుంచి సుమారు 25 మంది వరకు విద్యార్థులు వరగలిలో పాఠశాలకు వెళ్లేందుకు బస్సులేక ఇక్కట్లు పడుతున్న విషయాన్ని ఆమె శుక్రవారం గుర్తించారు. దీనిపై స్పందించిన ఆమె వాకాడు ఆర్టీసీ డిపో మేనేజర్‌తో ఫోన్‌లో ఈ విషయం గురించి మాట్లాడారు. అదనంగా ఒక బస్సును నడిపేలా చూడాలని కోరారు.

విద్యకు పెద్దపీట వేసింది జగనన్నే



పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: విద్యారంగానికి పెద్దపీట వేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జెడ్పీ హైస్కూలులో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత పాఠశాల వద్దకు చేరుకున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఆయన తనయుడు నేదురుమల్లి విక్రమ్‌కుమార్‌రెడ్డికి ఎస్‌సీసీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో ఉత్తమ ప్రతిభ చూపిన పదో తరగతి విద్యార్థులు కలువాయి జెడ్పీ హైస్కూలుకు చెందిన లక్ష్మీసాహితి, అదే పాఠశాలకు చెందిన మరో విద్యార్థి మత్తల సాకేత్ కృష్ణ, వెంకటగిరి పట్టణం ఏపీ మోడల్‌స్కూల్‌కి చెందిన విద్యార్థి సజ్జా పురుషోత్తం, వెంకటగిరి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి అరవ జాషువకు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి నగదు, సర్టిఫికెట్లు, జ్ఞాపికలు బహుకరించారు. ఇంటర్మీడియట్ విభాగంలో డక్కిలి ఏపీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల చెందిన ఎంపీసీ గ్రూపు విద్యార్థులు గట్టుపల్లి ప్రసన్న, కోగిల ప్రసన్న, వెంకటగిరి జూనియర్ కళాశాలకు చెందిన హెచ్ఈసీ విద్యార్థి ముత్తుకూరు మునిశివ, కండలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎంఈసీ విద్యార్థిని పి హరిత, కుల్లూరు ప్రభుత్వం జూనియర్ కళాశాలకు బైపీసీ విద్యార్థిని నరాల సురేఖకు నగదు, సర్టిఫికెట్లు, జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఉత్తమ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, టీచర్లను సన్మానించారు.



ఇంటర్మీడియట్ విద్యార్థినికి అభినందిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



సంక్షేమపథకాలపై అవగాహన కల్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

పేదల బతులకు మార్చిన నవరత్నాలు

వెంకటగిరి: నవరత్నాల పథకాలను తీసుకువచ్చి పేదల బతుకులు మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 4వ వార్డులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆ వార్డు పరిధిలో ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

జగన్ పరిపాలన సువర్ణ అధ్యాయం

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా భావించి సువర్ణ పరిపాలనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాంది పలుకుతున్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బాలాయపల్లి మండలంలోని సుబ్రమణ్యం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. గ్రామంలోకి విచ్చేసిన నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి, ఆయన తనయుడు నేదురుమల్లి విక్రమ్‌కుమార్‌రెడ్డికి ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వెంకటగిరి ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్ రావు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో వెంకటగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ భానుప్రియ, ఎంపీపీ టీ తనుజారెడ్డి, నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ డీ శారద, వైస్ చైర్మన్ సీ బాలయ్య, పీ లక్ష్మి, డక్కిలి జెడ్పీటీసీ సభ్యురాలు కే రాజేశ్వరి, కౌన్సిలర్ ఎంఏ నారాయణ, పార్టీ ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, కౌన్సిలర్లు సుబ్బారావు, ఏ శ్రీనివాసులురెడ్డి, వహీదా, నేతలు కే మల్లికార్జున్, టీ గణేష్‌రెడ్డి, పేచీరాజ్, జయంపు పీఏసీఎస్ అధ్యక్షుడు వీ కార్తీక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బీ మురళీమోహన్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ వెంకటసుబ్బయ్య, నాయకులు సీ సురేష్ , వీ సురేష్, సర్పంచ్ గోపీకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వీ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు

చిల్లకూరు: గూడూరులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేలా పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఆయన అధికారులు, నాయకులతో కలసి గాంధీనగర్ నుంచి జాతీయ రహదారి వరకు లింక్ రోడ్డు నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీనగర్‌లో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసే ఆలోచనలో భాగంగా అక్కడకు వెళ్లే వారితో పాటుగా వాహనాలకు ఇబ్బంది లేకుండా ఉండేలా గాంధీనగర్ నుంచి జాతీయ రహదారి వరకు లింక్ రోడ్డు ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావించామన్నారు. దీంతో ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి, ఎంత దూరం వస్తుంది, అందుకు అవసరమైన భూ సేకరణ, రహదారి నిర్మానానికి ఎంత మేర నిధులు అవసరం అవుతాయనే విషయాలపై నివేదికలను అందిస్తే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం లింక్ రోడ్డుకు సంబంధించిన మ్యాప్‌ను సర్వేయర్ ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ రామాంజనేయులు, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్వేయర్ రామ్‌కుమార్, విఆర్వో రమణయ్య, జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఎంపీడీఓ రజనీకాంత్

ఓజిలి: వేసవిలో గ్యాస్ వినియోగంపై మహిళలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. ఓజిలి సచివాలయంలో మహిళలకు గ్యాస్ సిలిండర్లు వాడకంపై ఆర్ఆర్‌హెచ్‌పీ గ్యాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లు వాడే మహిళలు సురక్షితమైన గ్యాస్ సిలిండర్లు, రెగ్యులేటర్, పైపులను వాడుకోవాలన్నారు. రెండేళ్లకోసారి గ్యాస్ పైపులు మార్చుకోవాలన్నారు. సురక్షితమై లైటర్‌ను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం సుబ్బారావుయాదవ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజన, ఏపీఓ ఉషారాణి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి

కలువాయి: మండలంలో అర్హత ఉండి రైతు భరోసా నగదు తమ ఖాతాల్లో జమ కాని రైతులు తమ ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని ఏఓ ప్రతాప్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆధార్ ఇనాక్టివ్‌గా ఉండడం, ఎన్‌పీసీఐ లింక్ కానీ వారు బ్యాంకు వద్దకు వెళ్లి అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. అప్పుడే మీ ఖాతాల్లో రైతు భరోసా నగదు జమ అవుతుందన్నారు. మండలంలో 89 మంది రైతుల ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నాయని, వారు ఆర్బీకేలకు వెళ్లి, లేదా తనను కలిసి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు

ఉపాధి కూలీలకు వసతులు

డక్కిలి: మండలంలో ఉపాధిహామీ కూలీలకు వేసవిలో వసతులు కల్పిస్తున్నట్లు ఏపీఓ లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని ఆల్తూరుపాడు, పలుగోడు, నడింపల్లె గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, కూలీలకు కల్పించిన వసతులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని చెప్పారు. కూలీలు ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన పట్టలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీరు కూలీలకు అందిస్తున్నామన్నారు.

ఆదర్శ ఉద్యోగులకు సన్మానం



ఆదర్శ ఉద్యోగులను సన్మానిస్తున్న డీఎం రామకృష్ణ

వెంకటగిరి: ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఏ రామకృష్ణ మాట్లాడుతూ డ్రైవర్లు ఎస్‌డీ ఇంతియాజ్, వై భాస్కర్ ఇంధనం పొదుపు చేసినందుకు, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల ద్వారా డిపోకు అత్యధికంగా ఆదాయం తీసుకువచ్చిన విభాగంలో సతీష్, ప్రవీణ్‌ను ఆదర్శ ఉద్యోగులుగా గుర్తించి నగదు ప్రోత్సాహకాలతో అభినందించినట్లు తెలిపారు. వీరి స్ఫూర్తితో మిగిలిన ఉద్యోగులు ప్రయాణికుల మన్ననలు పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఏఎం ఈ శివాజీ, రాజా తదితరులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం



చిల్లకూరు: మండలంలోని వరగలి మత్స్యకారకాలనీలో శుక్రవారం ఓ పూరిల్లు ప్రమాదవశాత్తు దగ్ధం అయ్యింది. బాధితురాలి కథనం మేరకు.. వరగలి సమీపంలోని కండలేరు క్రీక్ వద్ద ఉన్న చెత్తకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గాలులకు నిప్పు రవ్వలు ఎగసి పక్కనే ఉన్న పూరింటిపై పడడంతో మంటలు అంటుకున్నాయి. స్థానిక మత్స్యకారులు మంటలను గుర్తించి, అదుపు చేసేందుకు ప్రయత్నించినా వీలు కాలేదు. తమ్మినపట్నంలోని విద్యుత్ పరిశ్రమల వారికి సమాచారం ఇవ్వగా వారు వచ్చే సరికే పూర్తిగా ఇల్లు కాలి పోయింది. ఈ ఘటనలో సుమారు రూ.1.50 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితురాలు మేకల సుబ్బమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. తనకు సాయం అందించి ఆదుకోవాలని ఆమె కోరింది.

పోర్టు సాధిస్తాం

కోట: రాబోవు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆ వెంటనే దుగరాజపట్నం పోర్టు సాధిస్తామని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కోటకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాకాడు దుగ్గరాజపట్నం అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగ సమస్య తీరాలన్నా పోర్టుతోనే సాధ్యమవుతుందన్నారు.

విద్యా కానుక కిట్ల పంపిణీ

వాకాడు: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. కాశీపురంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ బాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రవిశేఖర్‌రెడ్డి చేతులు మీదుగా విద్యా కానుక కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భ్రమర, బాలాజీ పాల్గొన్నారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

ఓజిలి: మండలవలోని పున్నేపల్లి, నెమళ్లపూడి గ్రామాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు జీ రవీంద్రరాజు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొంటారన్నారు.

ముగిసిన పోలేరమ్మ ఉత్సవాలు

కోట: మండలంలోని కర్లపూడిలో ఐదు రోజులుగా జరుగుతున్న పోలేరమ్మ ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. చివరిరోజు అమ్మవారికి సామూహిక పొంగళ్లు పెట్టారు. 30 ఏళ్ల అనంతరం పోలేరమ్మ ఉత్సవాలు వేడుకగా నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు.

తీరుమారకుంటే వేటు

కోట: సచివాలయం సిబ్బంది పనితీరు మారకుంటే వేటు తప్పదని ఆర్డీఓ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన తిన్నెలపూడి సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఇటీవల తల్లిదండ్రులు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఒంటరిగా మిగిలిన విద్యార్థిని కిరణ్మయిని ఆదుకుంటామని ఆర్డీఓ తెలిపారు. ఆమెకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆమెకు వైఎస్సార్ బీమా అందకపోవడంపై విచారణ జరిపారు. సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే వైఎస్సార్ బీమా అందలేదని గ్రామస్తులు ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. వీలైనంత త్వరగా బీమా నగదు అందజేస్తామన్నారు. తహశీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ భవానీ పాల్గొన్నారు.

నిర్మాణాలు పూర్తి చేయండి

దొరవారిసత్రం: మండలంలోని సచివాలయ భవన నిర్మాణం పనులు త్వరిగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ డీఈ రమణయ్య అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలోని వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనాలు, ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్ భవనాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సింగయ్య, ఏఈ మునికుమార్, నాయకులు పాల్గొన్నారు.

జోరుగా ఉపాధి పనులు

సైదాపురం: మండలంలోని దాడిశెట్టిపల్లె, మొలకలపూండ్ల గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని ఏపీఓ మురళి తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులను కల్పిస్తున్నటు తెలిపారు. కూలీల సంఖ్య కూడా పెంచుతున్నట్లు చెప్పారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

సైదాపురం: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని పీఆర్ డీఈ ఏడుకొండలు కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యలకు సంబంధించిన పనులను త్వరగా చేపట్టాలన్నారు. సచివాలయం భవన నిర్మాణ పనులను కూడా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ దయాల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి



పెళ్లకూరు: అర్లపాడులో లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

పెళ్లకూరు: రాష్ట్రంలో సుపరిపాలనకు మరోసారి జగనన్నను మనసారా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. అర్లపాడు, అర్ధమాల గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా డీసీసీబీ చైర్మన్ కే సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, ఎంపీటీసీ సభ్యుడు కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, నగరి నియోజకవర్గ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సుధాకర్, నాయకులు సోమశేఖర్‌రెడ్డి, చైతన్య కృష్ణారెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, సతీష్‌రెడ్డి, రఘు నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

నాయుడుపేటటౌన్: సీఎం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ బేరిపేట సచివాలయం పరిధిలో శుక్రవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌లను అందజేశారు. వార్డు పరిధిలో ప్రజలు వివిధ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించడంతో అక్కడే ఉన్న మున్సిపల్ మేనేజర్ ఎంకే ఖాజామొహిద్దీన్‌తో మాట్లాడి పరిష్కారించేలా ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచే జనరంజక పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలతో సామాజిక విప్లవానికి నాంది పలికి కులం, మతం, వర్గ విభేదాలు లేకుండా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కే దీపిక, వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, 22 వార్డు కౌన్సిలర్ ఏ మస్తానమ్మ, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే వెంకటరమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ టీ జనార్దన్‌రెడ్డి, కే మాధవరెడ్డి, బీ మల్లికార్జునరెడ్డి, కే జయరామయ్య, కే చెంచయ్య, జీ సిద్దయ్య, చంద్రారెడ్డి, డీ రవి, ఏ బాబు, పీ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



నాయుడుపేటటౌన్: బుక్‌లెట్‌లను అందించిన ఎమ్మెల్యే సంజీవయ్య

యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం



సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు: నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. పట్టణంలోని ఐటీఐ కళాశాలలో నియోజకవర్గ స్థాయి స్కిల్ హబ్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం హబ్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ యువతలో నైపుణ్యాలు పెంపొందించడంతోపాటు, వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజవర్గస్థాయిలో ఒక స్కిల్ హబ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువతలోని నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ హబ్‌లను ఏర్పాటు చేశారన్నారు. ఈ హబ్‌లో టైలరింగ్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, బ్యూటీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ తదితర ఉద్యోగాలకు సంబంధించి శిక్షణ ఇస్తారని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు జ్యోతి, శ్యామ్‌మోహన్, శ్రీరాములు, వెంకటరమణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా ఏరియా హాస్పిటల్ అభివృద్ధి

గూడూరు ఏరియా ఆస్పత్రిని ఆదర్శంగా తీర్చిదిద్ది మెరుగైన వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. శుక్రవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటుకు కరెంటు సదుపాయం లేదని, డీజీతో నడుపుతున్నామని సిబ్బంది ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడిన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. మౌలిక వసతుల కోసం ఎమ్మెల్యే గ్రాంట్ కింద రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ జనార్దన్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు


విద్యుత్ సరఫరాకు అంతరాయం

సూళ్లూరుపేట: మన్నారుపోలూరులో ఉన్న 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల నిమిత్తం శనివారం ఉదయం 7 నుంచి 9 గంటలు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రూరల్ లైన్ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి: పట్టణంలోని పాలకేంద్రం సెంటర్ వద్ద ఉన్న 33 కేవీ విద్యుత్‌సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ట్రాన్స్‌కో డీఈఈ మునిరవిచంద్ర శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వెంకటగిరి మున్సిపాలిటీ, రూరల్, డక్కిలి, బాలాయపల్లి మండలాల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్



సీజ్ చేసిన ట్రాక్టర్లతో ఎస్ఈబీ సీఐ నాగేశ్వరరావు, సిబ్బంది

వెంకటగిరి: అనుమతులు లేకుండా డక్కిలి మండలం దగ్గవోలు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి, డక్కిలి పోలీసులకు అప్పగించినట్లు ఎస్ఈబీ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్ఈబీ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై సమాచారం రావడంతో శుక్రవారం తెల్లవారుజామున తమ సిబ్బందితో కలిసి డక్కిలి మండలంలో దాడులు నిర్వహించామన్నారు. ఒక్కొక్క ట్రాక్టర్‌లో 4 టన్నులు వంతున మొత్తం 8 టన్నుల ఇసుక అక్రమ రవాణా అవుతున్నట్లు గుర్తించామని తెలిపారు. రెండు ట్రాక్టర్‌లు స్వాధీనం చేసుకుని, వాటి డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నాయుడుపేటటౌన్: ప్రమాదంలో గాయపడి చెన్నై ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు శుక్రవారం రాత్రి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందింది. పోలీసుల కథనం మేరకు.. పెళ్లకూరు మండలం తాల్వాయిపాడు గ్రామానికి చెందిన తొళ్ల బాలకృష్ణయ్య(62) రోజు గ్రామం నుంచి తోపుడు బండిపై నాయుడుపేటలో కూరగాయల వ్యాపారం చేసేవాడు. ఈ క్రమంలో ఈనెల 5 తేదీ కూరగాయలు విక్రయించుకుని తిరిగి వెళుతుండగా తిరుపతి వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో గాయపడ్డాడు. అతడు చెన్నై ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.